608) శుద్ధవసంతం

ప॥ కనుగొననిది హరికల్పితము। తనకు నిందులో తగినంత॥

చ॥ నానాభేదములు నరులగుణంబులు। నానారుచు లివి నవపదార్థంబులు।
ఔ నదేదేది యటు గాదనేదేది। వానివానివిధి వలసినయట్టు॥

చ॥ నడచు బ్రపంచము నడపేవిధములు। నడచు మాయ లెన్నగరావు।
విడిచేటి వేటివి విడువని వేటివి। పడగబడగ నవి పరచినయట్లు॥

చ॥ తెగనికర్మములు దేహధర్మములు। తెగనియాస లివి దినదినము।
తగు శ్రీవేంకటదైవము దాసులు। నగుదు రన్నిటిని నటనలు చూచి॥